RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్
ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
telanganadailynews.in
epaper.tgdailynews.com
సంపుటి : 01 సంచిక : 196 గురువారం, జూలై 23, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### ఓటరు జాబితాలో పేరు లేకపోతే
# ప్రభుత్వ పథకాలు కట్



**హైదరాబాద్, జులై 22:** ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తు న్నందు కే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారి ంద న్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడారని మం డిప డ్డారు.ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకా లు రావని పేర్కొ న్నారు.ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కొడంగల్ లో పర్యటిస్తున్న రేవంత్ ఢిల్లీ పరిణామాల పైనా స్పందించారు. ధర్మేంద్ర ప్రధా న్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్న ందుకే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ, వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనని చెప్పారు. కొడంగల్‌లో నేరుగా ఎదుర్కోలేక తనను దెబ్బతీసే ందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన వాళ్ల ఓట్లు తొలగి ంచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపి ంచారు. కొడంగల్ లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేడు అని ఆలోచిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్‌కు ఎక్కువ సంఖ్యలో ఓట్లు వేసే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఓట్లు తొలగిద్దామని చూసు న్నారని ఆరోపి చారు. కొడంగల్‌లో 78 శాతం మంది సర్? ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. మిగిలిన 22 శాతం ఓట్లు నమోదు చేయించాలని అధికారులకు సూచించారు.ఓటర్ల తో బీఎల్‌ఏలు ఎస్ఐఆర్ తప్పకుండా నమోదు చేయించాలన్న సీఎం, పథకాలు రావని చెప్పారు.

## లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదు..
### దేశాన్ని దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం
**: సీఎం రేవంత్**



**వికారాబాద్, జులై 22:** అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు.ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. పేపర్ లీక్‌పై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకున్నారని.. రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు చిందిందన్నారు.

### హైదరాబాద్ ప్రజలకు గుడ్‌న్యూస్..
## సొంతింటి కల నెరవేరుస్తాం
**: మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్, జులై 22:** నగరంలోని గాంధీభవన్‌లో ప్రతి వారం ప్రజలతో ముఖాముఖి నిర్వహించడం మంచి పరిణామ మని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సమస్యలు వినేందుకు ఎలాంటి అవకాశం ఉండేది కాదని విమర్శించారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సొంతింటి కలను తమ ప్రభుత్వం నెరవేర్చుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 7.5 లక్షల ఇళ్లను మంజూరు చేసి ఇచ్చామని పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో సొంత ఇల్లు అనేది చాలామందికి కలగానే ఉండేదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. భూముల ధరలు భారీగా ఉన్న హైదరాబాద్‌లోనూ ప్రజలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.హైదరాబాద్ ప్రజలు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి: మంత్రిభాగ్యనగరంలో సొంతింటి కోసం అర్హులైన ప్రజలు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరోసారి అప్లై చేసుకోవాలని కోరారు.

### గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు
# తెలంగాణ రక్షణ సేన అండ



**హైదరాబాద్, జులై 22:** గిగ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మా ట్లాడుతూ.. గిగ్ వర్కర్లు, డ్రైవర్లను అగ్రిగేటర్ సంస్థలు మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో మాట్లాడి వాళ్లకు న్యాయం చేయాలని అన్నారు. స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది గిగ్ వర్కర్లు, డ్రైవర్లు రోజంతా కష్టపడినా వారికి ఒక్క పైసా మిగలటం లేదని తెలిపారు.మూడేళ్లుగా రేట్లు పెంచాలని వాళ్లు అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కవిత విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో మాట్లాడాలన్నారు. వాళ్లకు మంచి రేట్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ సమస్యలు తీర్చాలంటూ ఈరోజు మధ్యాహ్నం వరకు గిగ్ వర్కర్లు, డ్రైవర్లు బ్రేక్ డౌన్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఆందోళన చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం ముందే చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్ల వైపు ఉండి వాళ్ల సమస్యలు వెంటనే తీర్చాలని కవిత డిమాండ్ చేశారు.

### ఆదిలాబాద్ సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలి..
## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ



**ఆదిలాబాద్:** సీసీఐ (సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి సీసీఐ పునరుద్ధరణ కీలకమని.. రూ.250 కోట్ల రాష్ట్ర వాటాతో పునరుద్ధరణ సాధ్యమేనని కేటీఆర్ సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపక పోవడమే జాప్యానికి కారణమన్న కేటీఆర్ సీసీఐ పునరుద్ధరణపై రేవంత్ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించారు. ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చిత్త శుద్ధి లోపం వల్లే జాప్యం జరిగిందని.. సీసీఐపై ఆరు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.కేంద్రమంత్రిని కలిసిన కేటీఆర్, సీసీఐ సాధన సమితి..ఇటీవలే సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీసీఐ సాధన సమితి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసిందని తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశాం. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ప్లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు.

### నీట్ వ్యవహారంపై ప్రతిపక్షాల
## నిరసనకు మా పూర్తి మద్దతు..
**- తమిళనాడు సీఎం విజయ్ పార్టీ**



**తమిళనాడు :**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ మంగళవారం మెరుపు ధర్నాకు దిగింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్ ఎంపీలు, ముఖ్య నేతలు మోదీ నివాసం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 3 గంటలకు పైగా ధర్నాను పోలీసులు భగ్నం చేసి, రాహుల్ గాంధీ సహా అందర్నీ అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అంశంపై తమిళనాడు అధికార పార్టీ స్పందించింది. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించింది.నీట్ వ్యవహారంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనకు సీఎం విజయ్ మద్దతునీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ అంశంపై దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనకు టీవీకే పార్టీ బుధవారం మద్దతు ప్రకటించింది.

# షర్మిలకు జగన్ షాక్
### వైసీపీలో చేరిపోయిన కాంగ్రెస్ నేతలు..!



తాడేపల్లిలోని వైయస్సా ర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్

**అమరావతి:**ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఇవాళ ఎదురుదెబ్బ తగిలింది. ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఇవాళ కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పేశారు. వీరంతా మాజీ సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీ చేరిపోయారు. దీంతో వారిని జగన్ ఆప్యాయంగా వైఎస్సార్సీపీలోకి ఆహ్వానించారు. వీరిలో గత ఎన్నికల్లో పోటీ చేసిన వారు కూడా ఉన్నారు.ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొందరు ఇవాళ వైఎస్సార్‌సీపీలో చేరారు. ఒంగోలు నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.నాగలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు డి.సతీష్‌బాబు జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జగన్ భవిష్యత్తులో సమర్థంగా పనిచేయాలని వారికి సూచించారు.అనంతరం వైయస్ జగన్ నాయకత్వం, ఆయన సిద్ధాంతాలు, లక్ష్యాలు, ప్రజల పట్ల నిబద్ధతతో కూడిన రాజకీయ జీవితం తమను ఎంతగానో ఆకర్షిం చాయని వైసీపీలో చేరిన కాంగ్రెస్ మాజీ నాయకులు నాగలక్ష్మి, సతీష్‌బాబు వెల్లడించారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న వైయస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని వారు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టి.నాగలక్ష్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒంగోలు అసెంబ్లీ చేశారు.


## ఇరాన్ యుద్ధం..
### అమెరికా ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టిందో తెలుసా..



**అమెరికా:** ఫిబ్రవరి చివర్లో మొదలైన ఇరాన్ యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. దాదాపు నాలుగు నెలల నుంచి కొనసాగుతున్న ఈ యుద్ధం అమెరికాపై తీవ్ర ఆర్థిక ప్రభావం చూపుతోంది. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధానికి ఇప్పటివరకు 37.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ.3.6 లక్షల కోట్లు) ఖర్చు చేసినట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు అమెరికా సెనెట్ అప్రోప్రియేషన్స్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని హెగ్సెత్ వెల్లడించారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న సైనిక చర్యలకు అదనపు నిధులు అత్యవసరమని పేర్కొన్నారు. రిపబ్లికన్ పార్టీ మద్దతుతో అమెరికా ప్రభుత్వం 67 బిలియన్ డాలర్ల అదనపు నిధుల ప్యాకేజీకి ఆమోదం కోరుతోంది. ఇందులో రక్షణ శాఖకు భారీగా నిధులు కేటాయించారు. అలాగే ఇతర జాతీయ ప్రాధాన్యతా అంశాలకు కూడా నిధులు ప్రతిపాదించారు. ఈ నిధులు యుద్ధ సామర్థ్యాన్ని వివరించారు.

## శంకుస్థాపనలు ఘనం..
# రోడ్ల నిర్మాణాలు శూన్యం

- ఫోటోల ముచ్చట తప్ప రోడ్ల పనులేవి?..
- పరిగిలో రోడ్ల ముసుగులో 'నిధుల' నిద్ర..
- చేతిలో కాసులున్నా తీరని కష్టాలు
- మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు




**పరిగి, జూలై 23 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పట్టణాభివృద్ధికి నిధులు సిద్ధంగా ఉన్నాయని గొప్పలు చెప్పుకోవడమే తప్ప, క్షేత్రస్థాయిలో రోడ్డు నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదు? అధికారులు, పాలకులు ఏ నిద్రలో ఉన్నారు? చేతిలో నిధులు ఉండి కూడా ప్రజలను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. నిధులు మంజూరైనా రహదారుల నిర్మాణంలో పాలకుల, అధికారుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్ట ణంలో చినుకు పడితే చాలు ప్రధాన రహదారులు, కాలనీ రోడ్లు బురదమయంగా మారి నడవలేని




పరిస్థితి నెలకొంటోంది. కొడంగల్ చౌరస్తా నుంచి వెంకటేశ్వర కాలనీకి వెళ్లే రహదారి చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తోంది. అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఉందని, రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. మల్లెమోని గూడ రోడ్డు నిర్మాణాన్ని ఘనంగా ప్రారంభించిన పాలకులు, అధికారులు, ఆ తర్వాత పనులను పూర్తిగా విస్మరించారు. శంకుస్థాపనల హడావుడి తప్ప పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. పరిగి పట్టణం నుంచి ఎర్రగడ్డపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేప దతామని హడావుడి చేసి, ఆపై పనులను మధ్యలోనే వదిలేశారు. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే ప్రజలు నిత్యం నరకం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణాభివృద్ధికి నిధులు సిద్ధంగా ఉన్నాయని గొప్పలు చెప్పుకోవడమే తప్ప, క్షేత్రస్థాయిలో రోడ్డు నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదు? అధికారులు, పాలకులు ఏ నిద్రలో ఉన్నారు? చేతిలో నిధులు ఉండి కూడా ప్రజలను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి తక్షణమే నిలిచిపోయిన రోడ్డు పనులను ప్రారంభించకపోతే, మున్సిపల్ ఆఫీసు ముట్టడికి వెనుకాడబోం అని స్థానికులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

**- పండుగ నాడు ప్రారంభం.. తర్వాత మోసాం**

**- ఎండి ముజాహిద్**

పరిగి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు నిర్మాణాల పేరుతో అధికారులు, పాలకులు నాటకాలాడు తున్నారని మున్సిపల్ పరిధిలోని 2వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎండి ముజాహిద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పవిత్రమైన బక్రీద్ పండుగ నాడు ప్రజలను మభ్యపె ట్టేందుకు రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామంటూ హడావుడిగా కొబ్బరికాయ కొట్టారు కానీ నేటికీ పనులు ప్రారంభించకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి



నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ?ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ.. పండుగ పూట కాలనీ వాసులకు తీపి కబురు చెబుతు న్నామ ంటూ కొబ్బరికాయలు కొట్టి ఫొటోలకు ఫోజులిచ్చిన నాయకులు, ఆ తర్వాత రోడ్డు పనులను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. 2వ వార్డుతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని పలు రోడ్లు అధ్వా నంగా మారి ప్రజలు నిత్యం నరకం చూస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పబ్లిసిటీ, రాజకీయ లబ్ధి కోసమే శంకుస్థా పనల డ్రామాలు అన్నారు. నిధులు ఉన్నాయని చెబుతున్న పాలకులు, రోడ్డు పనులు ఎందుకు చేపట్టడం లేదో సమాధానం చెప్పాలి. ఇకనైనా అధికారులు, పాలకులు స్పందించి తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలి. లేనిపక్షంలో 2వ వార్డు ప్రజలు, బీఆర్ఎస్ యువజన విభాగాన్ని ఏకం చేసి మున్సిపల్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతమని ముజాహిద్ హెచ్చరించారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..

- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సిందే..
- నీట్ బాధితులకు న్యాయం చేయాలి..
- ఢిల్లీ లాఠీచార్జ్ పై మండిపడ్డ మంచన్ పల్లి శ్రీనివాస్



**పరిగి, జూలై 23 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి. రాజ్యాంగ బద్ధంగా, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యావంతులు, యువకులు, మహిళలపై పోలీసులు జరిపిన అమానుష లాఠీచార్జీని అంబేద్కర్ విజ్ఞాన వేదిక తీవ్రంగా ఖండిస్తోందని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో 25 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ కావడం వల్ల ఇప్పటికే 20 మందికి పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరం. ఈ ఘోరానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మేము డిమాండ్ చేస్తున్నమన్నారు. గత 20 రోజులుగా ఢిల్లీలో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్, కాక్రోచ్ జనతా పార్టీ నాయకుడు అభిజిత్, విద్యావంతులు, యువకులు మరియు వివిధ ప్రజా సంఘాలు రాజ్యాంగబద్ధంగా నిరసన తెలుపుతున్నాయి. అలాంటి వారిపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ క్యానన్లు ఉపయోగిస్తూ, రక్తం వచ్చేలా కొట్టడం అమానుషం. మహిళలు, యువకులు అని కూడా చూడకుండా జాతీయ జెండాను కింద పడేసి మరీ కొట్టిన తీరు పూర్వపు బ్రిటిష్ పాలనను గుర్తుచేస్తోందని శ్రీనివాస్ విమర్శించారు. నీట్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీబీఐ కమిటీ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలి. ఈ అక్రమాలకు పాల్పడిన నిందితులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. భారతదేశంలో నిరసనలు, ధర్నాలు చేయ డం కొత్తేమీ కాదు. గతంలో కూడా ఎంతో మంది మంత్రులు తమ శాఖల్లో తప్పులు జరిగినప్పుడు బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేసిన చరిత్ర ఉంది. ప్రజా సమస్యలపై, విద్యార్థుల భవిష్యత్తుపై పోరాడుతున్న వారిని దేశ వ్యతిరేకులుగా, హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరించడం తగదు. సమస్యకు కులం, మతం, ప్రాంతం, వర్గాన్ని ఆపాదించకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆయన కోరారు. లాఠీచార్జ్‌లో తీవ్రంగా గాయపడిన వారికి ప్రభుత్వం తక్షణమే ఉచితంగా మెరుగైన వైద్య సదుపాయం అందించాలి. వివిధ రాష్ట్రాల నుండి ఢిల్లీకి వచ్చి ఆందోళనలో పాల్గొంటున్న వారిని సురక్షితంగా వారి సొంత ప్రాంతాలకు పంపేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నీట్ బాధిత విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## పరిగి టీఎంయూ నూతన కమిటీ ఎన్నిక..

- ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు టీఎంయూ కట్టుబడి ఉంది.
- మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి

**పరిగి, జూలై 23 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి బుధవారం పరిగి ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం, ఉద్యోగ హక్కులు సంస్థ అభివృద్ధి తదితర అంశాలపై వారితో విస్తృతంగా చర్చించారు. అనంతరం పరిగి డిపోకు సంబంధించిన నూతన టీఎంయూ డిపో కమిటీని ఆయన




అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ... సంస్థ అభివృద్ధితో పాటు ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి ఉద్యోగికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

**- పరిగి డిపో టీఎంయూ నూతనంగా కమిటీ సభ్యులు**

అధ్యక్షుడిగా ఎస్.జె.ఎం. రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్, ఉపాధ్యక్షుడు బి.వి.ఆర్. రెడ్డి, గ్యారేజ్ కార్యదర్శి ఎం.డి. జహంగీర్, గ్యారేజ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. వెంకటయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ, బాలవంత్ రెడ్డి, నర్సిములు, కోశాధికారి (ట్రెజరర్) సి.ఎస్. రెడ్డి, లను ఎన్నుకోవడం జరిగింది. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతన కమిటీ సభ్యులు టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిగి డిపో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి సంస్థ బలోపేతానికి నిబద్ధతతో పనిచేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంయూ ముఖ్య నాయకులు, డిపో ఉద్యోగులు యూనియన్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి..




- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై సీఎం కి 'పోస్ట్ కార్డ్'ల వినతి..
- 29 రోజుల సమ్మె వేతనం తక్షణమే చెల్లించాలి:..
- వికారాబాద్ యూటిఎఫ్ నాయకుల డిమాండ్

**పరిగి, జూలై 23 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టీఎస్ యూటిఎఫ్, టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కేజీబీవీ, యూఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై మొదలైన పోస్ట్ కార్డ్ ఉద్యమం . వికారాబాద్ జిల్లా, పరిగి మండలం నస్కల్ కేజీబీవీ పాఠశాలలో పోస్ట్ కార్డు కార్యక్రమాన్ని ప్రారంభించిన టీఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శులు మోయిజ్ ఖాన్, వెంకటయ్య, పరిగి మండల ప్రధాన కార్యదర్శి జైపాల్, మండల కార్యదర్శి వెంకటయ్య, లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్ లో దశాబ్దాలుగా శ్రమ దోపిడీకి గురవుతున్న టీచర్లు, వర్కర్లకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసి, వారి సర్వీసులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవు సౌకర్యాలు కల్పించాలి. అలాగే రెగ్యులర్ సిబ్బందికి ఇస్తున్నట్లుగానే సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వాలి గతంలో చేసిన 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని వారు కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్ పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించి, ఉపాధ్యాయులకు రాత్రి విధుల నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఉద్యోగుల స్థాయిని బట్టి క్యాడర్‌ను విభజించాలి.. ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేయాలన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులందరూ ఈ పోస్ట్ కార్డ్ ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సఫియా సుల్తాన, స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లు తవ్వేశారు...
# బురదలో ముంచేశారు!

- అనుమతులు లేవు... బాధ్యత అసలే లేదు!..
- అమృత్ 2.0 కాంట్రాక్టర్‌పై కౌన్సిలర్ రవీంద్ర తీవ్ర మండిపాటు

**పరిగి జూలై 23 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** అనుమతులు లేవు... బాధ్యత అసలే లేదు! అమృత్ 2.0 కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై 12వ వార్డు కౌన్సిలర్ వారాల రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "అనుమతులతో నాకేం పనిలేదు... అంతా నా ఇష్టమే.. అన్నట్లుగా సదరు కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోని వెంకటేశ్వర కాలనీలో అమృత్ 2.0 పథకం కింద పైప్‌లైన్ పనుల కోసం మున్సిపల్ అధికారుల నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండా ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా రోడ్లను తవ్వేస్తున్నారని రవీంద్ర ఆరోపించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యపూరిత వైఖరి వల్ల ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే దారులన్నీ పూర్తిగా బురదమయంగా మారాయని, కాలనీవాసులు తమ ఇళ్లల్లోకి కూడా వెళ్లలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రవీంద్ర మాట్లాడుతూ.. సాధారణంగా ఏదైనా మంచినీటి సరఫరా లేదా డ్రైనేజీ ప్రాజెక్ట్ (ఉదాహరణకు అమృత్ 2.0) చేపట్టినప్పుడు ఒక పద్ధతి ప్రకారం పనులు జరగాలి. కానీ క్షేత్రస్థాయిలో ట్యాంకు నిర్మాణం పూర్తి కాకుండానే పైప్‌లైన్ తవ్వడం వెనుక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తాయన్నారు. రోడ్లన్నీ ఇష్టారాజ్యంగా తవ్వేసి ప్రజలను ఇబ్బందులకు



గురిచేస్తుంటే చూస్తూ ఊరుకోం! మున్సిపల్ అధికారుల పర్మిషన్ లేకుండా తవ్వకాలు జరపడం ఏంటి? ఇదివరకు ఇలాగే తవ్వుతుంటే అడ్డుకొని హెచ్చరించాం. అయినా తీరు మార్చుకోకుండా మళ్లీ అదే విధంగా వ్యవహ రిస్తున్నారు. మీ స్వార్థం కోసం కాలనీ ప్రజల ప్రాణాలతో, సౌకర్యాలతో ఆటలాడుకుంటే సహించేది లేదు..?వెంటనే అధికారులు స్పందించి, అనుమ తులు లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతున్న కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, పాడైన రోడ్లను తక్షణమే పునరు ద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించా లని కౌన్సిలర్ వారాల రవీంద్ర డిమాండ్ చేశారు.


## ఈ సీజన్‌లో చర్మానికి అంటుకుని ఉండే ఈ పరాన్న జీవులతో జాగ్రత్త..

వసంతకాలంలో వాతావరణం వెచ్చగా మారడంతో చాలా మంది బయట ఎక్కువ సమయం గడుపుతుంటారు. అయితే ఇదే సమయంలో లైమ్ వ్యాధిని వ్యాప్తి చేసే టిక్స్ (ఇఅఎెం) అనే చిన్న పరాన్నజీవుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇవి కుట్టిన విషయం చాలామందికి తెలియకపోవచ్చు. కానీ సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ఈ ఇన్‌ఫెక్షన్ కీళ్లు, గుండె, నాడీ వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. లైమ్ వ్యాధికి బొరేలియా కారణం. ముఖ్యంగా బొరేలియా బర్గ్‌డార్ఫెరి అనే జాతి ఈ వ్యాధిని కలిగిస్తుంది. ఈ బ్యాక్టీరియా జింకలు, ఎలుకలు, పక్షులు వంటి జంతువులపై జీవించే బ్లాక్-లెగ్డ్ టిక్స్ లేదా డీర్ టిక్స్ ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. బ్యాక్టీరియా సోకిన జంతువును కుట్టిన టిక్, తర్వాత మనిషిని కుట్టినప్పుడు ఈ బ్యాక్టీరియా రక్తంలోకి ప్రవేశిస్తుంది. సాధారణంగా టిక్ కనీసం 24 నుంచి 48 గంటల పాటు



చర్మానికి అంటుకుని ఉంటేనే వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది.
తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో..టిక్స్ ఎక్కువగా వసంతకాలం చివరి నుంచి వేసవి, శరదృతువుల వరకు చురుకుగా ఉంటాయి. సాధారణంగా ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు వీటి చురుకుదనం ఎక్కువగా కనిపిస్తుంది. చలికాలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో లేదా ఉష్ణోగ్రతలు గడ్డకట్టే స్థాయికి దిగని ప్రాంతాల్లో ఇవి దాదాపు ఏడాది పొడవునా కనిపించే అవకాశం ఉంటుంది. వాతావరణ మార్పులు, వర్షపాతం తీరులో మార్పులు, అడవుల్లో మానవ జోక్యం పరిశోధకులు చెబుతున్నారు.

# టీజీ రెడ్కో డీఈ ముత్యం వెంకటరమణ ఇంట్లో ఏసీబీ సోదాలు - అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైనే!



హైదరాబాద్: తెలంగాణలో అవినీతి అధికారుల పై అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గత ఏడాది కాలంగా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఏసీబీ, వరుస దాడుల చేస్తోంది. ఈ క్రమంలో భారీ మొత్తంలో అక్రమ సొత్తు వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా పలువురు అధికారులపై నమోదైన అక్రమాస్తుల కేసులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఏసీబీ తనిఖీలు చేపట్టిన అనేక ప్రాంతాల్లో అవినీతి అధికారుల అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇటీవల కాలంలో భారీగా అక్రమాస్తులు కూడబెట్టిన ఇంజనీరింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులపై దాడులు నిర్వహించి, కోట్లాది రూపాయల ఆస్తులను వెలికితీస్తూ వస్తోంది. ఇవాళ ఉదయం నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేస్తోంది. భారీగా నగదు, అక్రమ ఆస్తులను గుర్తించారు.పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు : డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాల్లో నగదు, డైమండ్స్, బంగారు, వెండి ఆభరణాలతో పాటు కమర్షియల్ బిల్డింగ్స్?, నాలుగు రెసిడెన్షియల్ ప్లాట్లను గుర్తించారు. వెంకటరమణ భార్య పేరిట రెసిడెన్షియల్? అపార్టుమెంట్ నిర్మాణాలను గుర్తించారు. ఉదయం నుంచి మొత్తంగా 10 ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి.విలువైన ఫర్నీచర్, వస్తువులు : ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోదాలు జరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బ్యాంకు ఖాతాలు, భూపత్రాలపై ఆరాతీస్తున్నారు. డీఈ ఇంట్లో గుర్తించిన విలువైన ఫర్నీచర్, వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఇప్పటివరకు డీఈ వెంకటరమణకు చెందిన నివాసాల్లో చేసిన సోదాల్లో ప్లాట్లు, కమర్షియల్ బిల్డింగ్స్, అతని భార్య పేరిట చేస్తోన్న అపార్ట్‌మెంట్ నిర్మాణాల గుర్తించినట్లు డీఎస్పీ మాజిద్ అలీఖాన్ వెల్లడించారు.వందల కోట్ల ఆస్తులు? : డీఈ ముత్యం వెంకటరమణ నివాసాల్లో పెద్ద మొత్తంలో నగదు, భారీగా బంగారం, వెండి ఆభరణాలు, డైమండ్స్, విలువైన కార్లు, బ్యాంకు లాకర్?లో ఉన్న మొత్తాన్ని అధికారులు లెక్కిస్తున్నారు. బహిరంగ మార్కెట్?లో వందల కోట్ల రూపాయలు ఉండే అవకాశం ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సోదాలు రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు.

# ఆస్పత్రి నుంచి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి డిశ్చార్జ్



హైదరాబాద్, జులై 22: ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్ కేసులో ఉదయ్ ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందిన ఉదయ్ (బుధవారం) డిశ్చార్జ్ అయ్యారు. ఉదయ్ పేరుతో సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆయన కోలుకున్న తర్వాత వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. మరోవైపు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేవేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఉదయ్ కృష్ణారెడ్డి ఆశ్రయించారు. ట్రైనీ ఐపీఎస్ క్వాష్ పిటిషన్‌పై సోమవారం(జులై 27) విచారణ చేపడతామని న్యాయస్థానం తెలిపిం ది. అప్పటి వరకు ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరగా.. అందుకు హైకోర్టు నిరాకరించిం ది.కాగా, హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులకు సంబంధించి అత్తాపూర్‌లో నమోదైన కేసును ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఉన్నతాధికారుల నిర్ణయంతో తదుపరి దర్యాప్తును షీటీమ్స్‌కు అప్పగించారు. షీటీమ్స్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో జాతీయ పోలీస్ అకాడమీకి చేరుకున్న షీటీమ్స్ డీసీపీ.. మహిళా ట్రైనీ ఐపీఎస్ వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. పోలీసు అధికారుల సమక్షంలో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.

# అదుపుతప్పి మూడు వాహనాలను ఢీకొన్న వాటర్ ట్యాంకర్.. ఒకరి మృతి




రంగారెడ్డి, జులై 22: జిల్లాలోని నార్సింగి-పుప్పాలగూడ టోల్‌గేట్ వద్ద వాటర్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన ట్యాంకర్.. బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళుతున్న సుశీల్ కుమార్(28) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత అదుపు తప్పిన ట్యాంకర్ మరో కారు, స్కూటీని కూడా ఢీ కొట్టింది. దీంతో మొత్తం మూడు వాహనాలను వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ట్యాంకర్ డ్రైవర్ రంజిత్ సింహాను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అలాగే గాయపడిన సురేష్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. సుశీల్ మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గాంధీభవన్ ముట్టడికి యత్నించిన బీజేపీ నేతలు

హైదరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో ధర్నా చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ గాంధీ భవన్ ముట్టడికి యత్నించింది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు నేతృత్వంలో పార్టీ రాష్ట్ర కార్యాల యం నుంచి గాంధీ భవన్ భవన్ ముట్టడికి బయల్దేరిన కాషాయ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం సమీపంలో బారికేడ్లు వేసి బీజేపీ నేతలను నిలువరించారు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యాల యం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాషాయ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు కాషాయ శ్రేణులను అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. మరోవైపు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు గాంధీ భవన్ వద్ద ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించివేశారు. లోక్ భవన్‌ను ముట్టడించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



రామచందర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ప్రతిపక్ష నేతగా చర్చకు రమ్మంటే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. విదేశీ కుట్రలకు రాహుల్ గాంధీ వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు.బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నం : బీజేపీ నేతలు గాంధీభవన్ ముట్టడిని నిరసిస్తూ పోటీగా బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు బీజేపీ ఆఫీస్ ముట్టడికి యత్నంచడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం ఒకరిపైకి ఒకరు కర్రలు, రాళ్లు రువ్వుకున్నారు. ఈ దాడిలో ఓ మహిళా కానిస్టేబుల్ కాలికి గాయమైంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నేతలను పోలీసులు అదుపులోకి ముట్టడులతో భారీగా ట్రాఫిక్ జామ్? ఏర్పడింది. నాంపల్లి నుంచి ఎంజీబీఎస్? వెళ్లే మార్గంలో వాహనాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# కాంగ్రెస్ చలో లోక్‌భవన్ ఉద్రిక్తం పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్

హైదరాబాద్:ఢిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఢిల్లీలో నిన్న రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ర్యాలీని దృష్టిలో ఉంచుకుని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మొదలైన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో ప్రధాన కూడలి వద్దే పోలీసులు అడ్డుకున్నారు. ముందే మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు ర్యాలీని నిలిపివేశారు. పోలీసుల అడ్డుకట్టను దాటేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించ డంతో స్వల్పంగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికే



మోహరించి న పోలీసు బలగాలకు అదనంగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిబ్బందిని, మహిళా కానిస్టేబుళ్ల ను రప్పించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.ఇదే సమయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ సహా పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులను నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మిగిలిన నాయకులను పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొద్దిసేపటి తరువాత వీళ్లను పోలీసులు విడుదల చేశారు."రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం, మహిళ అని చూడకుండా ప్రియాంక గాంధీని తోపులాటతో అరెస్టు చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యం మంటగలిసే విధంగా వ్యవహరించారు. మోదీ నీట్ పరీక్షలు సక్రమంగా నిర్వహించ లేకపోయారు. ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు రాజీనామా చేయలేదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. పోలీసులతో రాజ్యాంగాన్ని నడుపుతామంటే భారతదేశంలో కుదరదు" – మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షుడు కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి నిరసన : ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిరసన తెలిపారు. కొడంగల్?లో తననివాసం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, కొడంగల్ ప్రజలు పాల్గొన్నారు. హనుమకొం డలో నిరసన : ఏఐసీసీ పిలుపు మేరకు హనుమకొండలో చేపట్టిన నిరసనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.
ఖమ్మంలో భారీ ర్యాలీ : రాహుల్‌గాంధీ శ్రేణుల భారీ ర్యాలీ చేపట్టారు. ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. ర్యాలీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణలో అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం

హైదరాబాద్, జులై 22 :
తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా వడ్ల కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న కొనుగోలు లక్ష్యానికి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో రైతులకు పెద్ద ఊరట లభించనుంది.కేంద్ర ప్రభుత్వం సవరించిన వరి కొనుగోలు అంచనాను బియ్యం రూపంలో 43 లక్షల మెట్రిక్ టన్నులు గా నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణలో రైతులు పండించిన ధాన్యానికి మరింత మార్కెట్ భరోసా లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వాహనాల స్థాన నిర్ధారణ వ్యవస్థ



(అమలుపై కూడా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని అన్ని అర్హత గల వాహనాల్లో వీఎల్టీఎస్ వ్యవస్థను పూర్తిగా అమలు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా వాహనాల కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉండటంతో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయి.

# రేషన్‌దారులకు కేవైసీ కష్టాలు.

వరంగల్: రేషన్‌దుకాణాలలో లబ్ధిదారులు కేవైసీ చేసుకోవడానికి సాంకేతిక సమస్యలు అడ్డువస్తున్నాయి. ఇప్పటి వరకు కేవైసీ చేసుకొని వారు ఈనెల 31వతేదీలోగా చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అనేక మంది రేషన్ దుకాణాలకు వెళ్లి ఆధార్‌కార్డు నెంబర్ నమోదు చేస్తే అది ఓపెన్ కావడంలేదని చెబుతున్నారు. ఆధార్ కార్డుకు



సంబంధించిన వెబ్‌సైటులోనే సమస్య ఉంద ని అంటున్నారు. జిల్లా అంతటా ఇదే సమస్య ఉందని చెబుతున్నానరు. దీంతో కేవైసీ కోసం వచ్చిన వారు నిరాశతో వెనక్కి వెళ్లిపోయారు.ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలకు కేవైసీ చేయడానికి వస్తే కావడంలేదని లబ్ధిదారులు తెలిపారు. ఇలా అయితే వారి పేరిట వచ్చే రేషన్ పోతుందా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 509 రేషన్ దుకాణాలలో వేలల్లో ఐదేళ్లలోపు పిల్లలుంటారు. వారి పరిస్థితి ఎంటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈవిషయంపై జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్యను వివరణ కోరగా ఆందోళన అవసరంలేదన్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఆ వయస్సు పిల్లలవి కేవైసీ కాకుంటే పోతాయని ఏవీ చెప్పలేదని స్పష్టం చేశారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్:ట్రైనీ ఐపీఎస్ఉదయకృష్ణారెడ్డి పిటిషన్?పై విచా రణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసిం ది. కేసుకు సంబంధించిన వివరాలు సమర్పి ంచాలంటూ పోలీసులను ఆదేశించింది. పిటిష నర్ ట్రైనీ ఐపీఎస్?గా ఉన్నారని అప్పటి వరకు తదుపరి చర్యలు చేపట్టకుండా పోలీసులను ఆదేశించాలంటూ ఆయన తరఫు న్యాయవాది కోరినా హైకోర్టు అంగీకరించలేదు. తనపై నమోదైన కేసును కొట్టేయాలంటూ ఉదయకృష్ణా రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తప్పుడు ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారని ఆ కేసును కొట్టేవేయాలంటూ పిటిషన్‌లో కోరారు.మహిళా భద్రతా విభాగానికి కేసు పర్యవేక్షణ బాధ్యతలు : నేషనల్ పోలీస్ అకాడమీలో (ఎన్‌పీఏ) మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసు రోజుకో కీలక మలుపు తిరుగుతోంది. కేసు పర్యవేక్షణ బాధ్యతను



ఉన్నతాధికారులు మహిళా భద్రతా విభాగానికి అప్పగి ంచారు. షీటీమ్స్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొన సాగనున్నట్టు సమాచారం. సోమవారం ఉదయం అప స్మారక స్థితిలో ఎస్సార్ నగర్‌లోని ప్రైవేటు ఆసుప ్రత్రిలో చేరిన నిందితుడు ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృ ష్ణారెడ్డి ఆరోగ్యం కుద ుటపడినట్లు సమాచారం. బుధవారం ఆయన్ను హాస్పిటల్? నుంచి డిశ్చార్జి చేయనున్నట్టు తెలిసింది. మరోవైపు ఉదయ్?కృష్ణారెడ్డి పిటిషన్?పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. తనపై ఉదయ్ కృష్ణారెడ్డి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లుగా మహిళా ట్రైనీ ఐపీఎస్ చేసిన ఫిర్యాదుతో అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విధితమే. అనంతరం తన ఆత్మహత్యకు బాధితురాలితో పాటు నలుగురు వ్యక్తులు కారణమంటూ నిందితుడి పేరుతో ఉన్న సూసైడ్ నోట్‌ను పోలీసులు ఆయన ఎలాంటి విషపదార్థం తీసుకోలేదని మెడికల్ చెకప్?లో తేలడంతో కేసు మరో మలుపు తిరిగింది. నిందితుడు కోలుకున్నాక వివరాలు సేకరించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేయనున్నారు.

# ఒకరు కళ్లముందు, మరొకరు పరారీలో - మాజీ మంత్రి, మాజీ స్పీకర్‌పై ఎందుకు చర్యలు లేవు

**అమరావతి, జులై 22 :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసుల్లో పోలీసుల ఉదాసీనతపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రోడ్డు ప్రమాద కేసులో తన కుమారుడిని తప్పించే కుట్రలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును, ఫోర్జరీ, అక్రమ భూ రిజిస్ట్రేషన్ కేసులో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదన్న చర్చ నడుస్తోంది. అరెస్టు కాకుండా మార్గాలు వెతుక్కునేలా, కావాలనే సమయమిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు కూడా రక్షణ కల్పించకపోతే ఇక తప్పదన్నట్లు అప్పుడు అరెస్ట్ చేస్తారా అంటూ పెదవి విరుస్తున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సీదిరి అప్పలరాజు, అప్పటి స్పీకర్ తమ్మినేని సీతారాం ఇద్దరూ వేర్వేరు కేసుల్లో నిందితులు. కానీ పోలీసులు వారిని ఇంకా అరెస్టు చ . సీదిరి అప్పలరాజు కళ్ల ముందే కనిపిస్తున్నా ఎందుకు అరెస్టు చేయకుండా తాత్సారం చేస్తున్నారు. ఆయన ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తమ్మినేని సీతారాం, ఆయన కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. కానీ అరెస్టు చేయకుండా వారు తప్పించుకుని పారిపోయేందుకు పోలీసులే పరోక్షంగా అవకాశం ఇచ్చారన్న విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. సీదిరి అప్పలరాజు కళ్లముందే ఉన్నా: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ




రోడ్డు ప్రమాద ఘటనలో గొర్రెల కాపరి దానయ్య మరణానికి కారణం సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ. అతడిని కేసు నుంచి తప్పించేందుకు అప్పలరాజు కుట్ర చేశారు. తన కుమారుడికి బదులుగా సిద్ధార్థ త్యాడిని ఈ కేసులో ఇరికించారు. అలాగే అతడిని జైలుకు పంపేందుకు ప్రయత్నాలు చేశారు. అదే విధంగా బాధిత కుటుంబాన్ని ప్రలోభ పెట్టారని, ప్రమాదానికి కారణమైన బైక్?ను తప్పించి నేరం కప్పిపుచ్చేందుకు చూశారని సీదిరి అప్పలరాజుపై పోలీసులు కేసు పెట్టారు. అప్పలరాజును ఏ3గా, ఆయన అనుచరుడు అల్లు రమణను ఏ4గా వారం క్రితమే చేర్చారు. అప్పలరాజు పలాసలోనే ఉన్నా ఇంతవరకు పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బెయిల్ పిటిషన్లు వాయిదా: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పనిచేశారు. వారిద్దరూ సోమవారం అప్పల రాజు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. కానీ పోలీసులు మాత్రం అప్పలరాజును అరెస్టు చేసే ఆలోచనలో ఉన్నట్టు కనిపించడం లేదు. ముందస్తు బెయిల్ కోసం అప్పలరాజు సోంపేట ఆరో అదనపు జిల్లా కోర్టులో ఈనెల 20న పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణను బుధవారానికి వాయిదా వేశారు. అదే న్యాయస్థానంలో అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దాని పైనా మంగళవారం వాదనలు జరగ్గా, అదనపు జిల్లా జడ్జి విచారణ బుధవారానికి వాయిదా వేశారు. తీరిగ్గా వాహనం పిలిపించుకుని పరారు: నకిలీ పత్రాలతో 4 కోట్ల రూపాయల భూమి కొట్టేసిన వ్యవహారంలో మాజీ స్పీకర్ తమ్మినేని కుటుంబం పాత్రను నిర్ధారించే సాక్ష్యాధారాల్ని పోలీసులు సేకరించారు. పోలీసులు న్యాయ సలహా తీసుకుని తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణి, కుమారుడు శ్రీరామ చిరంజీవి నాగులను నిందితులుగా చేర్చారు. అలా కేసు పెట్టేటప్పుడే నిందితులు పరారుకాకుండా వారిపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. కేసు నమోదయ్యాక వెంటనే వారిని పోలీసులు అరెస్టు చేయాలి, అలా చేయకుండా నిందితులు పరారయ్యేందుకు తగినంత సమయం పోలీసులే ఇచ్చారు. తీరిగ్గా వాహనం పిలిపించుకుని తమ్మినేని, ఆయన భార్య, కుమారుడు పరారయ్యారు. ప్రస్తుతం నిందితులంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఆ కేసులో ఏ13గా ఉన్న హిరమండలం సబ్ రిజిస్ట్రార్ బి. అరుణ మంగళవారం విచారణకు హాజరు అయ్యారు. ఆమె పై శాఖాపరమైన విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా రిజిస్ట్రార్‌ను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు.

# అమరావతి అభివృద్ధిలో రైతుల సహకారం కీలకం



**గుంటూరు, జులై 22:** అమరావతి రైల్వే లైన్, ఇన్నర్ రింగు రోడ్డు, రాజధాని రేడియల్ రోడ్లకు భూ సమీకరణకు సంబంధించి తాడికొండలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2015లో భూ సమీకరణ మొదలైనా.. పనులు మాత్రం 2018లో మొదలయ్యాయని తెలిపారు. జగన్ హయాంలో ఐదేళ్లు పనులు జరగలేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నిర్మాణాలు పూర్తైన భవనాలను అతి త్వరలోనే వినియోగంలోకి తెస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రైల్వే లైన్, రింగు రోడ్డు కోసం భూములు అవసరమని, రైతులు త్వరగా భూ సమీకరణకు వస్తే పనులు చేపడతామని చెప్పారు. తాడికొండ నుంచి రాజధాని వెళ్లే రోడ్డు పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. తాడికొండ, కంతేరు, మోతడక, కొప్పురావూరు గ్రామాల మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే ట్రాక్ వెళ్తుందని మంత్రి తెలిపారు. ల్యాండ్ అక్విజిషన్‌కు వెళ్లాలా లేక పూలింగ్‌కు వెళ్లాలా అనే దానిపై రైతుల అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. గ్రామసభలో మెజారిటీ రైతులు ల్యాండ్ పూలింగ్‌కు అంగీకారం తెలిపారని చెప్పారు. 50 ఎకరాల భూమికి రైతులు ఇప్పటికే పత్రాలు సమర్పించారని.. వారి సందేహాలన్నింటికీ ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. రైతులకు అనువైన చోటే రిటర్న్ ప్లాట్లు ఇస్తామని వెల్లడించారు. రెండు, మూడు లేఅవుట్ డిజైన్లు చూపించి రైతుల అభిప్రాయం మేరకు ప్లాట్లు కేటాయిస్తామన్నారు.

# సీదిరి అప్పలరాజు కుమారుడి ప్రమాదం కేసు

**శ్రీకాకుళం, జులై 22:** వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ బైక్‌తో ఢీ కొట్టిన ఘటనలో మృతిచెందిన దానయ్య కుటుంబాన్ని మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించారు. (బుధవారం) పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గొర్రెల కాపరి సంఘం ద్వారా రూ.3 లక్షలు, తన తండ్రి పేరున ఉన్న కేపీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరో రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.5 లక్షల నగదును కుటుంబానికి అందజేశారు. దానయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. న్యాయం జరిగే వరకు కూటమి ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబ సభ్యుల



సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి.. అవసరమైన మేరకు అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని తెలిపారు. దానయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ - భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం

**దిల్లీ:** దిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీతో సుమారు అరగంటకుపైగా సమావేశమయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానా శ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానిని సీఎం ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఆగస్టు 1న భోగాపురం ఎయిర్?పోర్ట్?ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం. అలానే స్థానిక ఎంపీ అంటూ కలిశెట్టి అప్పలనాయుడిని ప్రధానికి సీఎం పరిచయం చేయగా అప్పలనాయుడు నాకు తెలుసు. అయన రోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారని ప్రధాని బదులిచ్చారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్, శ్రీనివాసవర్మ, ఎంపీలు



శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు ప్రధానిని కలిశారు. హస్తిన పర్యటనలో ఉన్న చంద్రబాబు కేంద్రమంత్రులు అమిత్ షా, మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ కానున్నారు. అదేవిధంగా పీయూష్ గోయల్, సీఆర్ పాటిల్?ను కలవనున్నారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఖట్టర్‌ను కలిశారు. అనంతరం కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం అనంతరం కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. పోలవరం, జల్ జీవన్ మిషన్‌పై చర్చించారు. పోలవరం ప్రాజెక్టు వర్క్ స్టాప్ ఆర్డర్‌ని పూర్తిగా ఎత్తివేసేలా చూడాలని సీఎం కోరారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రావాలని పాటిల్‌ను చంద్రబాబు ఆహ్వానించారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో పోలవరం ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనల పురోగతిపైనా మాట్లాడారు.

# తమ్మినేని సీతారాంకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేం

**అమరావతి, జులై 22 :** ఫోర్జరీ, అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో వైఎస్సార్సీపీ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు హైకోర్టు షాకిచ్చింది. ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని స్పష్టం చేసింది. డబ్బులిచ్చి ఆస్తి కొన్నట్లు ఆధారాలు చూపించాలని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను ఈనెల 29కి న్యాయస్థానం వాయిదా వేసింది. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణి, కుమారుడు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగులకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో రూ.4 కోట్లు విలువైన భూమిని నాగు పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ నమోదైన కేసులో నిందితులకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో అరెస్ట్ నుంచి తమకు రక్షణ కల్పించాలంటూ దాఖలైన పిటిషన్?ను న్యాయస్థానం తోసిపుచ్చింది ఈ వ్యవహారంలో కట్టా జయకిశోర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకే శ్రీకాకుళం పోలీసులు కేసు నమోదు చేశారు. కేసును కొట్టేయాలంటూ పిటిషనర్లు వేసిన క్వాష్ పిటిషన్‌లో అరెస్ట్




నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. అరెస్ట్ గురించి ఆందోళన ఉంటే ముందస్తు బెయిలు పిటిషన్ వేసుకోవాలని న్యాయస్థానం సూచించింది. విచారణను ఈనెల 29కి వాయిదా: ఆ ఆస్తి విలువ ఎంత, ఎంతకు కొనుగోలు చేశారు, చెక్కు ఇచ్చారా? నగదు బదిలీ చేశారా? స్థలం కొనుగోలుకు సొమ్ము చెల్లించినట్లు ఆధారాలను హైకోర్టు ముందుంచి నిజాయతీని నిరూపించుకోవాల్సిన బాధ్యత పిటిషనర్ల పైనే ఉందని హైకోర్టు తేల్చి చెప్పింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ఇరుపక్షాలను ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై. లక్ష్మణరావు మంగళవారం ఈ ఉత్తర్వులు ఇచ్చారు. ఫోర్జరీ సెక్షన్ చెల్లదు: పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సి. రఘు వాదనలు వినిపించారు. 'శ్రీకాకుళం శివారు చాపురం పంచాయతీ పరిధిలోని భూమిని రజని అనే మహిళ నుంచి తమ్మినేని నాగు కొన్నారని చెప్పారు. ఇందుకోసం వివిధ సందర్భాల్లో 37 లక్షల రూపాయలు చెల్లించారని వాదించారు. సొమ్ము చెల్లించారనడానికి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఆధారమన్నారు. మరణ ధ్రువపత్రం, కుటుంబసభ్యుల ధ్రువపత్రం సృష్టించడంలో పిటిషనర్లకు సంబంధం లేదు కాబట్టి ఫోర్జరీ సెక్షన్ చెల్లదని వాదించారు. మిగిలిన సెక్షన్లు ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్నవే కాబట్టి సెక్షన్ 35 సబ్ సెక్షన్ 3 ప్రకారం నోటీసిచ్చి వివరణ తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. కోట్ల రూపాయల ఆస్తిని కాజేసేందుకు పిటిషనర్లు, మరికొందరితో కలిసి కుట్రపూరితంగా వ్యవహరించారని పోలీసులు తరఫున పీపీ మెండ లక్ష్మీనారాయణ తన వాదనలు వినిపించారు. తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించడంలో వీరి పాత్ర ఉందన్నారు. పిటిషనర్లు క్రిమినల్ చర్యలను సివిల్ వివాదంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.


# పిల్లలను చదివించే ప్రతి తల్లికీ నా వందనం



**అమరావతి, జులై 22:** రాష్ట్రవ్యాప్తంగా 'తల్లికి వందనం' నిధులను కూటమి ప్రభుత్వం (బుధవారం) విడుదల చేయనుంది. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు జమ చేయనుంది. తల్లికి వందనం నిధుల విడుదల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఏ ఒక్క చిన్నారీ విద్యకు దూరం కాకూడదనేది కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. 'పిల్లలే మన సంపద. వారి చదువులే మనకు తరగని ఆస్తి. విద్యే మన రాష్ట్రానికి వెలకట్టలేని పెట్టుబడి' అని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు చదివితే అంతమందికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇచ్చేలా తల్లికి వందనం పథకాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. వరుసగా రెండో ఏడాది తల్లికి వందనం నిధులను విద్యా సంవత్సరం ఆరంభంలోనే విడుదల చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. 42.70 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేస్తున్నామన్నారు. నేటి నుంచి ఈనెల 24 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 'పిల్లలను చదివించే ప్రతి తల్లికీ నా వందనం' అని ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

# తమ్మినేని సీతారాం భూ భాగోతాలపై విచారణ చేస్తున్నాం

**అమరావతి, జులై 22 :** వైసీపీ నేత తమ్మినేని సీతారాం భూ భాగోతాలు ఇంకా చాలా ఉన్నాయని.. అవన్నీ కూడా విచారణ జరపమని ఆదేశాలిచ్చామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు (ఆగా పేర్కొన్నారు. స్పీకర్‌గా గొప్ప గొప్ప ఉపన్యాసాలు ఇచ్చి ఇంత దారుణాలకు ఓడగొడతారా? అని ప్రశ్నించారు. ఈరోజు(బుధవారం) అమరావతి వేదికగా మీడియాతో అచ్చెన్నాయుడు మాట్లాడారు. తప్పు ఎవరు చేసినా చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన మీద పెట్టింది తప్పుడు కేసులని.. అరెస్ట్ సమయంలో తన ఇంట్లోనే ధైర్యంగా ఉన్నానని స్పష్టం చేవారు. తప్పు చేసిన ఎవరినైనా కచ్చితంగా చట్టప్రకారం శిక్షించటమే కూటమి ప్రభుత్వ విధానమని వ్యాఖ్యానించారు. రాజకీయ కక్ష సాధింపు కోసం ఆదరాబాదరా అరెస్టులు చేయడం తమ సంస్కృతి కాదని తేల్చిచెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుంచి జగన్ హయాంలో స్పీకర్‌గా, మంత్రిగా చేసిన వాళ్ల దారుణాలు చూసి నివ్వెరపోయానని వ్యంగ్యంగా అన్నారు.



# ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తకు సహకారమందించండి:

**విశాఖ :** రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ (పీఎంఎఫ్ఎంఈ) పథకం అమలుపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిల్లీలో కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఓఎఫ్‌పీఐ) అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్త్రీ నిధి ద్వారా ఏర్పాటు చేసిన పీఎంఎఫ్ఎంఈ యూనిట్లకు కేంద్రం అందించే సబ్సిడీని నేరుగా 'స్త్రీ నిధి' ఖాతాకే జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీంతో రుణాల నిర్వహణ సులభతరమవడంతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలకు



ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. అలాగే స్త్రీ నిధి ద్వారా మంజూరు చేస్తున్న పీఎంఎఫ్ఎంఈ రుణాలకు వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఏఐఎఫ్) నుంచి వడ్డీ రాయితీ వర్తింపజేయాలని ప్రతిపాదించారు. జిల్లా, మండల సమాఖ్యలను జిల్లా వనరుల సంస్థలుగా గుర్తిస్తే పథకం అమలు మరింత సమర్థవంతంగా సాగుతుందని సూచించారు. మంత్రి ప్రతిపాదనలపై కేంద్ర కార్యదర్శి అవినాష్ ప్రకాశ్ జోషి, సంయుక్త కార్యదర్శి దేవేష్ దేవల్ సానుకూలంగా స్పందిస్తూ వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఎయిర్‌పోర్టులో 'స్వయం' ఉత్పత్తులకు మార్కెట్ అవకాశం : అనంతరం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కలిశారు. రాష్ట్ర మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారవుతున్న 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెట్ విస్తరించేందుకు విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రత్యేక విక్రయ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జీఎంఆర్ విమానాశ్రయ యాజమాన్యంతోనూ మంత్రి చర్చించి స్టాల్ ఏర్పాటుకు సహకరించాలని అభ్యర్థించారు. దీనిపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందిస్తూ విశాఖ విమానాశ్రయంలో 'స్వయం' ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్యలతో రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళా పారిశ్రామికవేత్తలకు తమ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు నేరుగా విక్రయించే అవకాశం లభించనుంది. ఫలితంగా వారి ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, ఉపాధి అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ప్లేస్ మారింది, ఇక అతడ్ని ఆపలేమంతే.



యూకే పర్యటనలో తీవ్ర నిరాశ ఎదుర్కొన్న భారత టీ20 జట్టు, జూలై 23 నుంచి జింబాబ్వేతో ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు సమాయత్తమవుతోంది. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవని టీమిండియా, ఈ సిరీస్‌తో మళ్లీ విజయాల బాట పట్టాలని ఆరాటపడుతోంది. హరారే వేదికగా గురువారం జరగనున్న తొలి టీ20 కోసం తుది జట్టు కూర్పు ఖరారైంది.గెలుపే లక్ష్యంగా శ్రేయస్ సేన.. ఓటమి భారానికి చెక్ పెట్టేనా..?ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో భారత జట్టు ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయింది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు టీ20లలోనూ పరాజయం పాలైన టీమిండియా, ఇంగ్లాండ్‌పై ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచ్ వర్షార్పణం కాగా, మిగిలిన నాలుగింటిలోనూ దారుణంగా ఓడిపోయింది.ఈ వరుస పరాజయాల వల్ల తీవ్ర ఒత్తిడిలో ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు ఈ జింబాబ్వే పర్యటన అత్యంత కీలకంగా మారింది. విజయం సాధించి కెప్టెన్‌గా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ఆయన భుజాలపై ఉంది.వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం.. ఫినిషర్‌గా రింకూ సింగ్ రీఎంట్రీ..!సంజూ శాంసన్‌కు ఈ సిరీస్‌లో విశ్రాంతినివ్వడంతో విస్ఫోటక ఆటగాడు అభిషేక్ శర్మకు తోడుగా 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నిరాశపరిచిన వైభవ్, ఈ సిరీస్‌తో తన ఆక్రమణ వైఖరితో కూడిన బ్యాటింగ్‌ను నిరూపించుకోవాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు టీమిండియా అభిమానులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చే వార్త ఏంటంటే, విధ్వంసకర ఫినిషర్ రింకూ సింగ్ మళ్లీ తుది జట్టులోకి అడుగుపెడుతున్నాడు. మ్యాచ్ చివర్లో వేగంగా పరుగులు రాబట్టడంలో సిద్ధహస్తుడైన రింకూ రాక జట్టు బలాన్ని పెంచనుంది.పటిష్టంగా మిడిలార్డర్.. ఆల్‌రౌండర్లుగా దూబే ద్వయం..! మూడో స్థానంలో తిలక్ వర్మ బ్యాటింగ్‌కు రానుండగా, నాలుగో స్థానంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఐదో స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ బాధ్యతలు చేపడతారు. ఆ తర్వాత ఆల్‌రౌండర్లుగా శివమ్ దూబే, హర్ష్ దూబే తమ సేవలను అందించనున్నారు.ఇదికూడా చదవండి: టీమిండియా పరువు తీశారుగా.. ఆ ఒక్కడిని పక్కనపెట్టి పెద్ద తప్పు చేశారయ్యా గంభీర్..!స్పిన్ విభాగానికి రవి బిష్ణోయ్ నాయకత్వం వహించనుండగా, ఆయనకు హర్ష్ దూబే తోడ్పడతారు. పేస్ బౌలింగ్ విభాగంలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్‌లు కీలక పాత్ర పోషించనున్నారు.టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11: అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, శివమ్ దూబే, హర్ష్ దూబే, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్.

# ఐసీసీ సంచలన నిర్ణయం.. వరల్డ్ కప్ నుంచి మాజీ ఛాంపియన్ ఔట్?

వన్డే ప్రపంచకప్ 2027 అర్హతలకు సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అత్యంత కీలక ప్రకటన చేసింది. నేరుగా అర్హత సాధించే జట్లను నిర్ణయించడానికి కటాఫ్ తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో మాజీ ఛాంపియన్ వెస్టిండీస్‌తో పాటు పలు ప్రముఖ జట్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం..!ప్రపంచకప్ అర్హత మార్గాలను స్పష్టం చేసిన ఐసీసీ..దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాల సంయుక్త ఆతిథ్యంలో 2027లో జరగనున్న ఐసీసీ పురుషుల వన్డే ప్రపంచకప్ కోసం క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తం 14 జట్లు పాల్గొనే ఈ మహా సంగ్రామంలో ఆతిథ్య దేశాలుగా దక్షిణాఫ్రికా, జింబాబ్వేలు నేరుగా అర్హత సాధించగా, నమీబియా మాత్రం ప్రాంతీయ క్వాలిఫైయర్ టోర్నీ ద్వారా రావాల్సి ఉంటుంది.ఆ ఇద్దరు పోతే టీమిండియా సర్వనాశనమే.. అసలు తప్పంతా వాళ్లదే..!మిగిలిన స్థానాల కోసం జట్లను ఎంపిక చేసేందుకు ఐసీసీ ఒక ప్రత్యేకమైన కటాఫ్ తేదీని నిర్ణయించింది. అధికారిక వన్డే ర్యాంకింగ్స్ ఆధారంగా నేరుగా అర్హత పొందే జట్లను ఈ తేదీ నాటికి ఉన్న పాయింట్ల ఆధారంగానే ఖరారు చేయనున్నారు.వెస్టిండీస్ ఆశలకు గండి పడేనా..?గతంలో జరిగిన 2023 వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించలేక తీవ్ర పరాభవాన్ని ఎదుర్కొన్న కారీబియన్ జట్టు వెస్టిండీస్‌కు ఇప్పుడు మళ్లీ అదే రకమైన ముప్పు పొంచి ఉంది. ఐసీసీ ప్రకటించిన కటాఫ్ గడువు ముగిసే సమయానికి ర్యాంకింగ్స్‌లో



అగ్రస్థానాల్లో నిలవడం వెస్టిండీస్‌కు ఎంతో కీలకంగా మారింది.ర్యాంకింగ్స్‌లో వెనుకబడితే, కరేబియన్ టీం మరోసారి అర్హత టోర్నీ (క్వాలిఫైయర్స్) ఆడాల్సి వస్తుంది. గడిచిన కొద్దికాలంగా వన్డే ఫార్మాట్‌లో నిలకడలేని ప్రదర్శన చేస్తున్న వెస్టిండీస్‌కు ఇది నిజంగానే పెద్ద సవాలు అని చెప్పాలి.గ్లోబల్ ప్రపంచకప్‌లో నేరుగా చోటు సంపాదించాలంటే ప్రతి వన్డే సిరీస్ కూడా జట్లకు అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా మారింది. మరి ఐసీసీ విధించిన కటాఫ్ గడువులోగా వెస్టిండీస్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుని ప్రపంచకప్‌కు నేరుగా చేరుకుంటుందో లేదో వేచి చూడాలి.క్వాలిఫైయర్ పోరు మరింత కఠినం..ఐసీసీ నిబంధనల ప్రకారం కటాఫ్ తేదీ నాటికి ర్యాంకింగ్స్‌లో మొదటి వరుసలో నిలిచే ప్రధాన జట్లు నేరుగా ప్రధాన టోర్నీకి అర్హత సాధిస్తాయి. అయితే, మిగిలిన స్థానాల కోసం క్వాలిఫైయర్ టోర్నీ నిర్వహిస్తారు.ఈ క్వాలిఫైయర్ మ్యాచ్‌లలో అసోసియేట్ దేశాల నుంచి వచ్చే జట్లు కూడా హోరాహోరీగా తలపడనున్నాయి. దీంతో చిన్న జట్ల చేతిలో ఏమాత్రం పొరపాటు జరిగినా పెద్ద జట్లకు ప్రపంచకప్ తలరాత మారిపోయే ప్రమాదం ఉంది.

# వన్డే వరల్డ్ కప్ 2027 కోసం జట్టు ప్రకటించిన మాజీ హెడ్ కోచ్!




ఐసీసీ వన్డే వరల్డ్ కప్ 2027కు అన్ని జట్లు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్త ఆతిథ్యంలో 2027 అక్టోబర్-నవంబర్‌లో జరిగే ఈ మెగా టోర్నీపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్, ప్రముఖ కామెంటేటర్, భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి 2027 వరల్డ్ కప్ కోసం 15 మంది సభ్యులతో తన డ్రీమ్ టీమ్‌ను ప్రకటించారు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ 2-1 తేడాతో ఓడిపోవడంతో జట్టు కూర్పుపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో రవిశాస్త్రి తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, అనుభవజ్ఞులతో పాటు కొందరు ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లతో కూడిన జట్టును ఎంపిక చేశారు. శాస్త్రి ఎంపిక చేసిన జట్టుకు శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయగా, సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు కూడా స్థానం కల్పించారు. అలాగే యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్‌ను కూడా తన టీమ్‌లోకి తీసుకున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ ఉండగా, ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లను ఎంపిక చేశారు. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీ, భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్‌లకు చోటు కల్పించారు.శాస్త్రి ఎంపిక చేసిన జట్టులో ఎక్కువ మంది ఇప్పటికే వన్డే ప్రపంచకప్ అనుభవం ఉన్న ఆటగాళ్లే. కీలక టోర్నీల్లో అనుభవం విజయానికి ఎంతో అవసరమని ఆయన నమ్మకాన్ని ఈ ఎంపిక స్పష్టం చేస్తోంది. అదే సమయంలో అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్ వంటి కొత్త ముఖాలకు కూడా అవకాశం ఇచ్చారు. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండేళ్లకు పైగా సమయం

# 10 ఏళ్లలో కోటీశ్వరులు కావాలా.. నెలకు ఎంత SIP చేయాలో తెలుసుకోండి!



ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఒక పెద్ద ఆర్థిక లక్ష్యం ఉంటుంది. అయితే, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఫీణ) లేదా బంగారం కొనుగోలు చేయడం ద్వారా కోటి రూపాయల వంటి భారీ నిధిని సంపాదించుకోవాలనే ఆశతో దశాబ్దాల కాలం వేచి చూడాల్సి వస్తుంది. ఒకవేళ మీరు కేవలం 10 ఏళ్ల మధ్యకాలిక వ్యవధిలోనే కోటీశ్వరులు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటే, దానికి మ్యూచువల్ ఫండ్స్‌లో ాాఞూ ఒక అత్యుత్తమమైన, క్రమశిక్షణతో కూడిన మార్గంగా మారుతుందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.10 ఏళ్లలో రూ. 1 కోటి: ఎంత పెట్టుబడి పెట్టాలి?: మ్యూచువల్ ఫండ్స్ క్యాల్కులేటర్ ప్రకారం.. 10 ఏళ్లలో కోటి రూపాయల మైలురాయిని అందుకోవడానికి మీరు ప్రతి నెలా ఇన్వెస్ట్ చేయాల్సిన మొత్తం, మీ పెట్టుబడిపై వచ్చే వార్షిక రాబడి (=వ్బతీఅం) శాతంపై ఆధారపడి ఉంటుంది. ఆ లెక్కలు ఇలా ఉన్నాయి:12శాతం వార్షిక రాబడి లభిస్తే: ఒకవేళ మీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిపై సగటున ఏడాదికి 12 శాతం వడ్డీ లభిస్తే, 10 ఏళ్లలో రూ.1 కోటి పూర్తి కావడానికి మీరు ప్రతి నెలా రూ. 43,150 చొప్పున ాాఞూ చేయాలి. 10 సంవత్సరాల తర్వాత మీ వద్ద సుమారు రూ.1,00,25,431 నిధి సిద్ధంగా ఉంటుంది.మీ బెడ్‌రూమ్‌లో ఈ మొక్క ఉంటే చాలు.. ఆరోగ్యం,ప్రశాంతత మీ సొంతం! 14శాతం వార్షిక రాబడి లభిస్తే: స్టాక్ మార్కెట్ పనితీరు బాగుండి, మీకు వార్షికంగా 14 శాతం రిటర్న్స్ వస్తే, మీ నెలవారీ పెట్టుబడి భారం తగ్గుతుంది. అప్పుడు మీరు నెలకు రూ.38,250 ఇన్వెస్ట్ చేస్తే సరిపోతుంది. ఇది 10 ఏళ్లలో రూ.1,00,24,995 అవుతుంది.16శాతం వార్షిక రాబడి లభిస్తే: ఒకవేళ మీరు ఎంచుకున్న ఫండ్స్ అత్యుత్తమంగా రాణించి 16 శాతం వరకు వార్షిక రాబడిని అందిస్తే, మీ నెలవారీ భారం మరింత తగ్గుతుంది. మీరు నెలకు కేవలం రూ. 33,750 పెట్టుబడి పెడితే చాలు, 10 ఏళ్లలో రూ.1,00,05,913 మార్కును సులభంగా దాటవచ్చు.ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 10 శాతానికి మించి వార్షిక రాబడిని ఆశించే వారికి ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే ఫండ్స్) ఏకైక ప్రత్యామ్నాయం. డెట్ ఫండ్స్ లేదా ప్రభుత్వ పొదుపు పథకాలలో ఇంత పెద్ద మొత్తంలో రిటర్న్స్ రావడం కష్టం. కాబట్టి మీ లక్ష్యం 10 ఏళ్లలో కోటి రూపాయలు అయితే, మీ పెట్టుబడిలో సింహభాగం ఇక్విటీ ఫండ్స్‌లో ఉండాలి. అయితే, ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ అస్థిరతలకు లోబడి ఉంటాయి.. కాబట్టి, పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టే ముందు ఒక సర్టిఫైడ్ ఆర్థిక సలహాదారుని సంప్రదించడం ఎల్లప్పుడూ శ్రేయస్కరం.

# గృహ బీమా తీసుకోవడం మంచిదేనా..? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..?



చాలామంది తమ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు డబ్బులు పొదుపు చేసుకుంటూ ఉంటారు. తమ కష్టార్జితం మొత్తాన్ని కూడబెట్టుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటీరియల్ ఖర్చులు పెరుగుతున్న క్రమంలో సొంతిల్లు నిర్మాణానికి అదనపు ఖర్చు అవుతుంది. దీంతో పొదుపు చేసుకున్న డబ్బులు సరిపోకపోవడం వల్ల బ్యాంకుల నుంచి హోమ్ లోన్లు తీసుకుంటున్నారు. హోమ్ లోన్లకు వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. దీంతో చాలామ ంది ఈ లోన్లను తీసుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్ తీసుకున్నప్పుడు ఇంటికి బీమా తీసుకోవడం అవసరమా.. లేదా అనే విషయాలు తెలుసుకుందాం.హోమ్ ఇన్స్యూరెన్స్ ఎలా పనిచేసుంది..?గృహ బీమా అనేది చాలా ఉపయోగపడుతుంది. రుణ గ్రహీతకు ఏదైనా లపడకుండా ఇది కాపాడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన రుణాన్ని బీమా సంస్థ బ్యాంకులకు చెల్లిస్తుంది. దీని వల్ల ఈఎంఐ చెల్లించే చింతను తొలగిస్తుంది. లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే బీమా సంస్థ మిగిలిన హోమ్ భూకంపాలు లాంటి ప్రమాదాల వల్ల మీ ఇంటికి హాని జరిగితే బీమా వర్తిస్తుంది.ఎప్పుడు తీసుకోవాలి..?రుణ తీసుకున్న వ్యక్తి పేరుపై ఎలాంటి లైఫ్ ఇన్స్యూరెన్స్ లేని సమయంలో గృహ బీమా అనేది తీసుకోవాలి. ఒకవేళ రుణం పొందిన వ్యక్తికి జీవిత బీమా ఉంటే హోమ్ ఇన్స్యూరెన్స్ అనేది ముఖ్యం కాదు. ఇక మీ కుటుంబాన్ని మీరు ఒక్కరే పోషిస్తుంటే గృహ బీమా అనేది తీసుకోవాలి. ఇక గృహ బీమా ప్రీమియం విషయానికొస్తే.. ప్రీమియంను ఒకేసారి చెల్లిస్తారు. ఒక్కోసారి వార్షికంగా చెల్లిస్తారు. కొన్నిసార్లు బ్యాంకులు దీనిని గృహ రుణానికి జోడించి ఈఎంఐతో పాటు క్రమంగా చెల్లించేలా చేస్తాయి.

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు..



పసిడి ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొంతకాలంగా రికార్డు స్థాయిలతో సామాన్యులకు చుక్కలు చూపించిన ధరలు.. ఇటీవల తగ్గుముఖం పట్టాయి.. తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతుండటం.. ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్-అమెరికా యుద్ధం అంతర్జాతీయంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు.. డాలర్, రూపాయి విలువ మారకం ప్రభావంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. సోమవారం, మంగళవారం ధరలు పెరిగాయి.. రెండు రోజుల్లో పది గ్రాముల స్వచ్ఛమైన బంగారంపై దాదాపు రూ.1000 మేర ధర పెరిగింది. తాజాగా కూడా బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి..పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా బుధవారం (జులై 22) ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధరపై రూ.10 మేర పెరిగి.. రూ.1,44,230 గా ఉంది.22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములపై రూ.10 మేర పెరిగి రూ.1,32,210 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 మేర తగ్గి.. రూ.2,34,900 లుగా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు..
హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం10 గ్రాముల ధర రూ.1,44,230, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,210 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,40,100 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,44,230, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,32,210 ఉంది. వెండి కిలో ధర రూ.2,40,100 ఉందిఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,44,380, 22 క్యారెట్ల ధర రూ.1,32,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,44,230, 22 క్యారెట్ల ధర రూ.1,32,210 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.144,230, 22 క్యారెట్ల ధర రూ.1,32,210 ఉంది. వెండి కిలో ధర రూ.2,40,100 ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,230, 22 క్యారెట్ల ధర రూ.1,32,210 ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది.
కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్,

